www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 5 ఆగస్టు 2025

5

తూర్పుగోదావరి

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

వేలివెన్ను పిహెచ్‌సి పరిధిలోన కాల్దరిలో సోమవారం సంచార చికిత్స ప్రోగ్రామ్‌లో భాగంగా వైద్యాధికారి డాక్టర్ వై.సృజన అధ్యక్షతన వడ్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లి పాల అవశ్యకత గురించి గర్భవతులకు అవగాహన కల్పించారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల అధిక రక్తస్రావం, రొమ్ము క్యాన్సర్ వంటి వాటిని నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ కెకె.సుభాషిణి, ఎంఎల్‌హెచ్‌పిలు డి.అనూష, కె.వెంకటలక్ష్మి, ఎంపిహెచ్‌ఎ జి.రత్నకుమారి, జిఎంఎస్‌కె ఎం.సుమ, ఆశా కార్యకర్తలు పద్మిని, నాగమణి, సంధ్యారాణి, లలిత, సరోజిని, కె.నిర్మల కుమారి, ఎం.గంగా కుమారి, కె.భారతీదేవి, ఎస్‌కె.పద్మావతి, కె.లక్ష్మి, ఎస్.సుందరమ్మ, ఎస్‌సిపి డిఇఒ అరుణ పాల్గొన్నారు.

మీటర్ రీడర్ల భవిత ప్రశ్నార్థకం

- విస్తృతంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటు
- బిల్లులు జారీ, చెల్లింపులు ఆన్‌లైన్‌లోనే

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా విద్యుత్ రంగంలో మీటర్ రీడర్ల ఉపాధికి ప్రమాదం పొంచి ఉంది. నూతన విధానంతో తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 1500 మంది ఉపాధికి గండి పడనుంది. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 44,646 కమర్షియల్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లు బిగించిన విషయం విదితమే. ఈ సర్వీసులకు గత 2 నెలలుగా బిల్లుల జారీ నిలిచిపోయింది. బిల్లుల మంజూరు ఆన్‌లైన్‌లో చూసుకుని చెల్లింపులూ ఆన్‌లైన్‌లోనే చేసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మరోవైపు బిల్లు ఆలస్యమైన వారికి ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో వ్యాపారులకు ఇబ్బందులు తప్పలేదు. విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లభించలేదు. ఆన్‌లైన్‌లో బిల్లు మంజూరు చేసిన కొన్ని గంటలకు తిరిగి సరఫరా పునరుద్ధరిస్తామంటూ సమాధానం ఇచ్చి చేతులు దులుపుకున్నారు. మరోవైప గృహ వినియోగదారులకూ ఈ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బిల్లుల జారీ, చెల్లింపుల బాధ్యతల నుంచి మీటరు రీడర్లు దూరం కానున్నారు.

సామాన్యులకు అవస్థలే..

స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే సామాన్యులకు అవస్థలు తప్పవు. కార్డులో రీఛార్జి చేసుకున్న మొత్తం వినియోగిస్తే విద్యుత్ సరఫరా నిలిచిపోతుంది. అదే సమయంలో ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో 16 లక్షల పైచిలుకు కనెక్షన్లు ఉన్నాయి. తొలి దశలో భాగంగా వాణిజ్య, వ్యాపార సంస్థలకు స్మార్టు మీటర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు నిర్దేశిత సమయంలో బిల్లులు జారీ చేసి అటు ప్రభుత్వానికి ఇటు వినియోగదారులకు వారధిగా పని చేశారు. విద్యుత్ శాఖ లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో బిల్లులు అందజేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో కోట్ల రూపాయల్లో బకాయిలు నిలిచిపోయాయి. ఆ బిల్లుల వస్తువుల కోసం ప్రతి సంవత్సరం ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లింపులు జరుగుతున్నాయి. గ్రామాల అభివద్ధికి కేటాయించిన నిధులు విద్యుత్ బిల్లులకు బదిలీ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నూతన విధానం, ప్రభుత్వ శాఖల సంగతి ఎలా ఉన్నా విద్యుత్ వినియోగదారులందరికీ శరాఘాతంల మారనుందని స్పష్టమవుతోంది.



మీటర్ భారం వినియోగదారులపైనే..

స్మార్టుమీటర్ల ఏర్పాటు ద్వారా సామాన్యుల నుంచి డిపాజిట్ వసూలు చేయనున్నారు. అధికారుల అంచనాల ప్రకారం మీటరు ఖరీదు సింగిల్ ఫేజ్ మీటరుకు రూ.8927, త్రీ ఫేజ్ మీటరుకు 17286 చొప్పున వసూలు చేయనున్నారు. ఈ భారం మొత్తాన్ని విద్యుత్ శాఖ తొలుత భరిస్తుందని చెప్పినా చివరకు వినియోగదారుల నుంచే దశల వారీగా వసూలు చేయనున్నారు. ఇప్పటికే వినియోగదారుల రెండు నెలల అడ్వాన్స్‌ను డిపాజిట్ల రూపంలో విద్యుత్ శాఖ వద్ద ఉంచుకున్నారు. తిరిగి కనీసం నెలకు సరిపడా ముందుగా చెల్లించి ఛార్జి చేసుకోవాల్సి ఉంటుంది. అదనంగా మరోసారి డిపాజిట్ చెల్లించే ప్రమాదమూ పొంచి ఉంది. వినియోగదారులకు స్మార్టు మీటర్లతో అనేక ఉపయోగాలు ఉన్నట్టు విద్యుత్ శాఖ అధికారులు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న విధానంతో బిల్లులు ఎక్కువ చెల్లించడం, మీటర్లు జంప్ అవడం తదితర కారణాల వల్ల అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయి. అదే స్మార్టు మీటర్ అయితే అలాంటి పరిస్థితి ఉండదని, విద్యుత్‌ను ఆదా చేయవచ్చని నూతన విధానాన్ని సమర్థించటంపై విమర్శలు వస్తున్నాయి.

అన్నదాత సుఖీభవపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ప్రశాంతి

కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం తన కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, వ్యవసాయ, రెవెన్యూ, సాంకేతిక శాఖల అధికారులతో అన్నదాత సుఖీభవ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించరాఉ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొంతమంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడంతో ఫెయిల్డ్ కేటగిరీలను స్పష్టంగా గుర్తించాలన్నారు. గ్రామ పంచాయతీ, రైతు సేవా కేంద్రాల వారీగా పరస్పర పొంతన లేని వివరాలను గుర్తించి, వాటి ఆధారితంగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఫెయిల్డ్ కేటగిరీ కింద గుర్తించిన వాటిలో ఆధార్ వివరాలు సరిపోలకపోవడం, బ్యాంకు ఖాతా లేకపోవడం, ఎన్‌పిసిఐ పేమెంట్ పెండింగ్, మరణించిన లబ్ధిదారులు, తాత్కాలిక భూ యాజమాన్య ధ్రువీకరణ పత్రం, భూవివాదాలు, సర్వే కాని భూములు, జాయింట్ ఎల్‌పిఎం లావాదేవీలను గుర్తించినట్లు తెలిపారు. ఈ లోపాలను తహశీల్దార్ స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని, అందులో నిర్లక్ష్యానికి ఆస్కారం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. మరణించిన లబ్ధిదారుల వారసులు మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో అన్ని మండలాలలో రెవెన్యూ, వ్యవసాయ శాఖల సమన్వయంతో రికార్డు పరిశుద్ధి త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. తొలి విడతలో వివిధ కారణాల వల్ల నిధులు పొందలేని అర్హులైన రైతులకు, రెండో విడత నిధులు విడుదల సమయంలో రెండో విడతతో పాటు మొదటి విడత చెల్లింపులు కూడా కలిపి జమ చేయనున్నట్టు కలెక్టర్ వివరించారు. రైతుల ఖాతాల్లో నిధులు ఎందుకు జమ కాలేదన్న విషయాన్ని సర్వే నంబర్ వారీగా స్పష్టంగా విశ్లేషించి, అన్ని వివరాలతో గ్రామ పంచాయతీ, ఆర్ ఎస్ కె వారిగా కూడిన నివేదిక సిద్ధం చేయాలని ఆమె ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఈడిఎంసి సతీష్, తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యాకల్టీ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ రామచంద్ర ఆర్‌కె

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఎఐసిటిఇ సహకారంతో 6 రోజుల అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె సోమవారం ఆవిష్కరించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ నెలలో 15 నుండి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో సాయంత్రం తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ ఆరు రోజుల ఫ్యాకల్టీ శిక్షణ కార్యక్రమం సర్టిఫికెట్ అధ్యాపకులకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు, ఇండస్ట్రీ, పీజీ విద్యార్థులు అటల్ ఎఫ్‌డిపి పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.ఎ.అన్నపూర్ణ, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వరి, రసాయన శాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కోమల లక్ష్మి, ఎఫ్‌డిపి సమన్వయకర్తలు డాక్టర్ పి.సురేఖ, డాక్టర్ సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్‌లో 195 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి సోమవారం జిల్లా స్థాయిలో, అదేవిధంగా క్షేత్ర స్థాయిలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఆయా అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాటిని నిర్ధిత సమయంలోగా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆ మేరకు జవాబుదారీతనం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. రెవెన్యూ 77, పంచాయతీరాజ్ 45, పోలీస్ 20, పాఠశాల విద్య 10, ఇతర శాఖలకు చెందిన 43 అర్జీలు పరిష్కారం కోసం స్వీకరించారు. ఆగస్టు 15న నిర్వహించే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించాలన్నారు. ఆ మేరకు ఆయా ప్రభుత్వ శాఖలకు చెందిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ప్రదర్శన, శకటాల ప్రదర్శన ఉండాలని స్పష్టం చేశారు. ఇప్పటి నుంచి ఒక చక్కటి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, ఎస్‌డిసి భాగ్యలక్ష్మి, సిపిఒ ఎల్.అప్పలకొండ, డిఎల్‌డిఒ ఎ.స్లీవారెడ్డి, ఇతర శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినతిపత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

పూల వర్తక సంఘం అధ్యక్షునిగా దుర్గారావు

ప్రజాశక్తి-కడియం

కడియపుసావరం పుష్పలత పూలవర్తక సంఘం నూతన అధ్యక్షునగా పూలవ్యాపారి గంధం దుర్గారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా ఇప్పటివరకు పని చేసిన చెన్నా శ్రీనివాసరావు తన బాధ్యతలను నూతన అధ్యక్షుడు దుర్గారావుకు బదలాయించారు. స్థానిక పుష్పలత పూలవర్తక సంఘ భవనంలో సోమవారం నిర్వహిరంచిన ఈ కార్యక్రమంలో దుర్గారావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన, వందలాది మంది సభ్యులు గల ప్రతిష్టాత్మకమైన పూలవర్తక సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన కమిటీ పెద్దలకు, సభ్యులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షునిగా కేశవరపు అర్జున్, సెక్రటరీగా మంగిన దుర్గారావు, జాయింట్ సెక్రటరీగా వరగోగుల శ్రీను, జ్యోతుల వీరబాబు, సభ్యులుగా వేగిరౌతు మణికంఠ, గుండుపల్లి నగేష్, రాళ్ళపూడి చిన్నరాయుడు, గంధం చినవెంకన్న, రావిపాటి నాగేశ్వరరావు, కేసన దుర్గారావు, కూసి సూర్యనారాయణ, గంధం వెంకన్నబాబు, తమల శేషగిరి, చలపల్లి శ్రీను, కామిరెడ్డి కృష్ణ, బోయిడి ఏడుకొండలు, సింగులూరి కృష్ణ, సాపిరెడ్డి దొరబాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి సంఘ గౌరవాధ్యక్షుడు వరగోగుల వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ, ఎంపిటిసి సాపిరెడ్డి దుర్గా కామేష్, మాజీ సర్పంచ్ తుమ్మెద వరహాల రాజు, మాజీ ఎంపిటిసి రావిపాటి రామకృష్ణ, ఆకుల శ్రీధర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ల ఫోన్ల అప్పగింత

ప్రజాశక్తి-గోపాలపురం, కొవ్వూరు

పని చేయని సెల్ ఫోన్లలో సాంకేతిక సమస్యలతో లబ్ధిదారుల వివరాలు నమోదు కాకపోవడంతో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నామని అంగన్‌వాడీ కార్యకర్తలు వాపోయారు.. వాటి స్థానంలో కొత్త యాప్‌లకు అనుగుణంగా ట్యాబ్‌లు ఇవ్వాలంటూ గోపాలపురం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు పని చేయని పాత సెల్ ఫోన్లను గోపాలపురం ప్రాజెక్ట్ కార్యాలయంలో అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాలపురం ప్రాజెక్ట్ కార్యాలయం పరిధిలో మూడు మండలాల్లో సుమారు 234 అంగన్‌వాడీ సెంటర్లు ఉన్నాయని తెలిపారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు, కిశోర్ బాలికలు వివరాలను ఫోన్లలో నమోదు చేయాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రతి కార్యక్రమంపై ఫోటోలను యాప్‌లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఫోన్‌లు సరిగ్గా పని చేయకపోయినా, సిగ్నల్ లేకపోయినా నానా అవస్థలు పడుతున్నట్టు తెలిపారు.

కొవ్వూరులో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

కొవ్వూరు అంగన్‌వాడీ వర్కర్లు ఫోన్‌లు సరిగా పని చేయకపోవడంతో వాటిని అధికారులకు అప్పగించి కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద నిరసన తెలిపారు. ఫోన్‌లలో నెట్ వర్క్ లేకపోవడం, 5జి సదుపాయం లేకపోవడం వల్ల లబ్ధిదారులు, సెంటర్ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని చాగల్లు, తాళ్లపూడి, కొవ్వూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రభుత్వం ఇచ్చిన ఫోన్లను అధికారులకు అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యాంబ, ఎన్.వసంత కుమారి, బి.శ్రీదేవి, పి.గౌతమి, ఎ.అమరావతి, కె.సుజాత, టి.విజయకుమారి, కె.లక్ష్మి, సిహెచ్.బ్రహ్మ, ఎన్.సీతారత్నం, పి.చైతన్య, కెసి.లక్ష్మి, ఆర్.రమాదేవి పాల్గొన్నారు.

గోపాలపురంలో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలు

టిడిపి మండల అధ్యక్షునిగా అర్జున్ సారధి

ప్రజాశక్తి- గోకవరం

వెదురుపాక గ్రామానికి చెందిన పిల్ల అర్జున్ సారధిని టిడిపి మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్జున్ సారధి మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఎంఎల్ఎ నెహ్రూ, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యాన ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి-పెరవలి

కడింపాడులో సోమవారం లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని రవళి స్పిన్నర్స్ జెఎండి, తణుకు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ వంక రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన నాటి నుంచి భీమవరం విష్ణు దంత వైద్య కళాశాల సహకారం మరువలేనిదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్న లైన్స్ క్లబ్‌కు విష్ణు దంత వైద్య కళాశాల అందించే సహకారంతో 18 గ్రామాలకు చెందిన దిగువ మధ్య తరగతి ప్రజలకు చక్కటి వైద్య సేవలు లభిస్తున్నాయని తెలిపారు. పాలకొల్లు లైన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్న యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దేవరపు వెంకట్రాయుడు, సెక్రెటరీ సలాది ఉదయ భాస్కరరావు, ట్రెజర్ బూరుగుపల్లి రాజు, క్లబ్ సభ్యులు కోటిపల్లి మురళీకృష్ణ, కార్చెర్ల సీతారామ్‌ప్రసాద్, దేవరపు ఏడుకొండలు, చంటిరాజు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లోని పిజిఆర్‌ఎస్ సమావేశ మందిరంలో సోమవారం ఆల్బెండజోల్ ప్రచార పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడుతో కలిసి కలెక్టర్ పి.ప్రశాంతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నులి పురుగులు సోకిన పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి తగ్గడం, నిదానమైన శారీరక వృద్ధి, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఈ సమస్యల నివారణకు ప్రతి సంవత్సరం రెండు దఫాలుగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం ఆగస్టు 12న జిల్లావ్యాప్తంగా మొదటి విడతగా ఈ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. 1-5 ఏళ్ల పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో, 6-19 ఏళ్ల పిల్లలకు పాఠశాలలు, కళాశాలలలో ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తామని వెల్లడించారు. పాఠశాలకు వెళ్లని లేదా ఇతర పిల్లలకు కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మాత్రలు అందుబాటులో ఉంచనున్నట్టు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్థానిక అంగన్‌వాడీ, పాఠశాల, కళాశాలకు తీసుకెళ్లి డీ వార్మింగ్ మాత్రలు మింగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.జెసి ఎస్.చిన్న రాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, డిఎంహెచ్ఒ కె.వెంకటేశ్వర రావు, డిసిఎచ్ఎస్ పద్మ పాల్గొన్నారు.

భవిత సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం దాసరి వారి వీధిలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిత సెంటర్‌ను సోమవారం జిల్లా సహిత విద్యా కో ఆర్డినేటర్ ఎన్.కనకబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భవిత సెంటర్ రికార్డులను పరిశీలించారు. వికలాంగులకు అందిస్తున్న సేవలు, విద్యాబోధనను పరిశీలించారు. ఫిజియోథెరపీ క్యాంపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి బుధవారం ఫిజియోథెరపీ క్యాంపులను వికలాంగుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ఎస్తేర్ రాణి, ఎన్.మణికంఠ సిబ్బంది పాల్గొన్నారు.

కడియం మసీదు కార్యవర్గం ఎంపిక

ప్రజాశక్తి-కడియం

మండల కేంద్రమైన కడియం మసీదు ఎ కౌసర్ నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఎంపిక చేసింది. సోమవారం రాజమహేంద్రవరం రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి నూతన కమిటీ సభ్యుల నియామక పత్రాలను అందజేశారు. కమిటీ అధ్యక్షునిగా షేక్ అబ్దుల్ రహీమ్, ఉపాధ్యక్షునిగా షేక్ మస్తాన్, సెక్రటరీగా షేక్ ఖాన్ షరీఫ్, జాయింట్ సెక్రటరీగా షేక్ హుస్సేన్, ట్రెజరర్‌గా ఎండి మదీనా బాషా, సభ్యులుగా షేక్ మౌలానా, షేక్ సుభాన్, షేక్ మీరావలి, షేక్ బాషా ఎంపికయ్యారు. నూతన కమిటీకి ఎంఎల్ఎ గోరంట్ల శుభాకాంక్షలు తెలుపుతూ, సమాజ సేవలో మసీదు కమిటీ మరింతగా ముందుకు సాగాలని సూచించారు. షేక్ సుభాన్, మండల టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి షేక్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి

ప్రజాశక్తి-గోపాలపురం

ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని మానవత మండల అధ్యక్షులు రాపాక ఫణి కిషోర్, జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ జోడాల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం గోపాలపురానికి చెందిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురానికి చెందిన కానూరు హరి అనే వ్యక్తికి లివర్, కిడ్నీలు ఫెయిలై హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.4000, అధ్యక్షులు ఫణి కిషోర్ రూ.వెయ్యి, కన్వీనర్ నెల్లి చంద్రశేఖర్‌కు రూ.వెయ్యి, మొత్తం రూ.6000 వేలను బిసి కాలనీ యూత్ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఫణి కిషోర్, జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తక్షణ సాయం అందించడానికి మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అపదలో ఉన్నవారని ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవత సభ్యులు చంద్రశేఖర్, ముప్పన కప వరప్రసాద్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలి

ప్రజాశక్తి -కొవ్వూరు

విద్యుత్ ఛార్జీలను మోపిన అదానీ స్మార్ట్ మీటర్స్ బిగించరాదని, ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కొవ్వూరు పట్టణంలో సోమవారం పిఒడబ్ల్యు, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. పిఒడబ్ల్యు నాయకురాలు మల్లిక మాట్లాడుతూ అదానీ విద్యుత్ మీటర్‌లు అమరిస్తే ప్రజలు ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 5న రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి ఈ గ్రీష్మ కుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సోమవారం వాడపల్లిలో చైతన్య ప్రచార సభ నిర్వహించారు. ఈ సభలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంబూరి శ్రీమన్నారాయణ మాట్లాడారు. పౌరుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేయాలని భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పాలకులకు నిర్దేశించాయన్నారు. ఆర్టికల్స్ 21, 19, 14, 38, 39, 41, 42కు విరుద్ధంగా ప్రజల సంక్షేమం విస్మరించి కార్పొరేట్ల సంక్షేమం కోసం పని చేస్తున్నారని విమర్శించారు. ఈ సభలో శ్రీధర్, వెంకటేష్, సత్య నారాయణ పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం విక్రయాలు

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి మండల పరిధిలోని పలు మద్యం షాపులలో నిర్ణీత ఎంఆర్‌పి ధరలను మించి మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దేవరపల్లి గ్రామ పరిధిలోని మద్యంషాపులలో బీర్ బాటిల్‌పై అదనంగా రూ.10, ఇతర మద్యం బాటిల్స్‌పై ఎంఆర్‌పి రేట్లను మించి విక్రయాలు కొనసాగిస్తున్నారు. ప్రశ్నించిన వినియోగదారులకు షాపు విక్రయదారులు రేట్లు పెరిగాయని చెబుతున్నారని, షాపు వద్ద మద్యం రేట్లు సూచించే బోర్డులు ఎటువంటివీ ఏర్పాటు చెయ్యలేదని వినియోగదారులు వాపోతున్నారు. ముందస్తు ప్రకటనలు లేకుండా ఎవరి ఇష్టానుసారం వారు ధరలు పెంచి అమ్మకాలు కొనసాగించడం, దోపిడీ విధానాన్ని ప్రతిబింబిస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నేరాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - సీతానగరం

స్థానిక మండల కార్యాలయంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలకు సీతానగరం ఎస్ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నేరాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ నేరలు, పోక్సో చట్టం, లోన్ యాప్‌లు, సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న మోసాలు, ముఖ్యంగా శక్తి యాప్ యొక్క ఉపయోగాలపై అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ సదస్సులో ఎంపిడిఒ భారతి, ట్రైనీ ఎస్ఐ సురేష్, నార్త్ జోన్ శక్తి టీమ్ పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థులు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్టు పీడీ జె.విజయలక్ష్మి తెలిపారు. గత నెల 22న దేవరపల్లి జెడ్‌పి హెచ్‌ఎస్ స్కూల్‌లో జిల్లా స్థాయి బాలికల అండర్ 13 ఫుట్‌బాల్ పోటీలలో పాల్గొని ఎంపికైనట్టు తెలిపారు. విద్యార్థులు 5, 6 తేదీలలో మదనపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను హెచ్‌ఎం వి.వాసవి, ఎస్ఎంసి చైర్మన్‌గా కె.గోపాలకృష్ణ అభినందించారు.

సొసైటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-చాగల్లు

మండలం చిక్కాలలో ఆదివారం సొసైటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథగా పాల్గొన్నారు. చిక్కాల సొసైటీ అధ్యక్షునిగా యంత్రప్రగడ అబ్బులు, సభ్యులుగా కేతా సత్యనారాయణ, జక్కు గంగరాజు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నాదెల శ్రీరామ్ చౌదరి, టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ కార్యవర్గం

నేరాలు ఘోరాలు

యువతి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక మెక్లారిన్ హైస్కూల్ ప్రాంగణంలో గుర్తు తెలియని యువతి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారం అందించడంతో త్రీ టౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మతదేహానికి శవ పంచనామా జరిపి పోస్టుమార్టానికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్య లేదా ఆత్మహత్య అనేది పరిగణలోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని త్రీ టౌన్ పోలీసులు తెలిపారు.

చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని బ్రహ్మపురి గ్రామంలో గత శనివారం మహిళ మేడలో బంగారు గొలుసు దొంగిలించిన వ్యక్తిని అరెస్ట్ చేశామని కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా సోమవారం తెలిపారు. మంతెన సత్యనారాయణమ్మ మెడలో మూడు కాసుల బంగారు గొలుసును ఆలమూరుకు చెందిన వాసంశెట్టి వీరబాబు దొంగిలించికుని పారిపోయడు. దీనిపై కేసు నమోదు చేసినామని వీరబాబు ను అరెస్ట్ చేసి, బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

మహిళపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని కూళ్ల గ్రామంలో ఇటీవల ఒర మహిళపై దాడి చేసిన వ్యక్తి ని అరెస్ట్ చేశామని కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా సోమవారం తెలిపారు. అన్నంపల్లి సరితపై ఆమె దగ్గర బంధువు నామాడి శాంతిరాజు, అతని తల్లి రామలక్ష్మి ఒక వివాదంలో డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేశారు. దీనితో వారి మధ్య గొడవ జరిగింది. శాంతిరాజు, రామలక్ష్మిలు సరితపై దాడి చేసి గాయపరిచారని దీనిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనలో శాంతిరాజు ను అరెస్ట్ చేశామనీ కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక రేషన్ షాపులో ఎటువంటి అనుమతి లేకుండా విక్రయించేందుకు ఉంచిన రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాలు ప్రకారం...మండలంలోని ర్యాలి గ్రామానికి చెందిన మద్దుల వెంకటేశ్వరావు తన కిరాణా షాప్ నందు రేషన్ బియ్యం విక్రయించేందుకు సిద్ధంగా ఉంచినట్లు వచ్చిన సమాచారంతో కిరాణా షాపును తనిఖీ చేసి 340 కేజీల కలిగి ఉన్న 15 బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని భీమక్రోసుపాలెంలో గత నెల 29న అనిశెట్టి సుబ్బలక్ష్మి ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. ఈ సమయంలో వారిని రక్షించేందుకు వెళ్లిన పితాని చిన్నబాబు(52) గాయాలపాలయ్యాడు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో సోమవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. సంఘటనలో తీవ్రంగా గాయపడిన చినబాబు మతికి సర్పంచ్ తదితరులు సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఎంపిడిఒకు గాయాలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని జొన్నాడ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ప్రమాదంలో కొత్తపేట ఎంపిడిఒ నరేష్‌కుమార్ గాయాలపాలయ్యారు. రాజమహేంద్రవరం నుంచి కొత్తపేటకు కారులో వస్తుండగా జొన్నాడ వద్ద సర్వీస్ రోడ్ల గుంతల్లో పడి డివైడర్ పైకి ఎక్కి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న ఆలమూరు ఎంపిడిఒ ఎ.రాజు సంఘ టన స్థలానికి చేరుకుని నరేష్‌కుమార్‌ను హాస్పటల్‌కి తరలించారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశకి - పెరవలి

మండలంలోని కానూరులో విద్యుత్ షాక్‌కు గురై ఒక ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. గ్రామానికి చెందిన పల్లా దానయ్య (42) సోమవారం సమయంలో టివి కేబుల్ కట్టడానికి స్తంభం ఎక్కాడు. విద్యుత్ షాక్‌కు గురై సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - దేవరపల్లి

జాతీయ రహదారిపై గౌరీపట్నం శివారు సమోసా రెస్టారెంట్ సమీపంలో సోమవారం రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అశ్వారావుపేట పేపర్ మిల్లులో పని చేస్తున్న రాజమండ్రికి చెందిన చెలమశెట్టి సాయి నవీన్ (25) బైకుపై కొవ్వూరు వస్తుండగా ఒక లారీ వెనుక నుంచి వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తునట్టు సిఐ బిఎన్.నాయక్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

వ్యక్తి అదృశ్యంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇనగంటివారిపేటకు చిటాపూరి నాగేశ్వరరావు ఈ నెల 2న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటి వద్ద బైకు, సెల్ ఫోన్ వదిలిపెట్టి గోదావరి గట్టు వద్ద ఉన్న లంకాలమ్మ గుడి వద్ద కళ్ళజోడు వదిలి వెళ్లిపోయినట్టు ఆయన సోదరుడు పోసుబాబు ఫిర్యాదు చేశారు. సీతానగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'ముదునూరి' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని చిన్నశంఖర్లపూడి గ్రామంలో జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను ఎంఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్, వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు సోమవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపిటిసి సభ్యులు పిల్లా చిన్న, నాయకులు ముదునూరి సీతారామరాజు, బొల్లు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం

అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జిల్లా స్థాయి అధికారులను ఆదేశించారు ప్రజా సమ స్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ గోదావరి భవన్ నందు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్, జెసి టి.నిషాంతి అర్జీదారుల నుంచి సుమారుగా 250 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజా సమ స్యల పరిష్కర వేదిక కార్యక్రమం ద్వారా అందే అర్జీలను పారదర్శకంగా, జవాబు దారితనంతో నిర్దిష్టమైన స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరి ష్కరించాలని అధికారు లను ఆదేశం చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఇన్‌ఛార్జి డిఆర్ఒ, ఆర్‌డిఒ కె. మాధవి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెకర్ పి. కృష్ణ మూర్తి, జిఎస్ డబ్ల్యుఎస్ కో - ఆర్డినేటర్ రాజేశ్వరరావు, జిల్లాస్థాయి అధికారులు, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ తదితరులు పాల్గొ న్నారు.

12న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల అందజేత

జాతీయ నులి పురుగుల నిర్మూలనా దినోత్సవంను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖల నేతృత్వంలో రాష్ట్రీయ బాల వికాస కార్యక్రమం ద్వారా ఈనెల 12న అంగన్‌డీ కేంద్రాలు, విద్యాసంస్థల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు చదువుతున్న విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రను ఇవ్వాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు.

తల్లిపాలు అమృతంతో సమానం

పుట్టిన గంటలోపే శిశు వుకు తల్లి (ముర్రు)పాలు పట్టిం చాలని తల్లిపాలు అమృతంతో సమానమని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆగస్టు 1 నుంచి వారం రోజులు పాటు తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ చేపట్టిన వారోత్సవాలు ప్రచార పత్రికలను ఆయన ఆవిష్కరించారు కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి శాంత కుమారి సిడిపిఒలు సిబ్బంది పాల్గొ న్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్. జెసి టి.నిషాంతి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

ఏపిలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలంటూ జిల్లాలో ఎపిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కన్వీనర్ మట్టపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డిమాండ్ చేశారు. సోమవారం పాత్రికేయులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గ శాఖ అధ్యక్షుడు కడలి రాజు, కార్యవర్గ సభ్యులు సమయమంతుల హరి, కొత్తపేట ఎపిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు బాబులు, యూనియన్ నాయకులు పల్ల సూర్య ప్రకాష్ రావు, ఎండి బషీర్, ఆకుల సురేష్, పరమట భీమా మహేష్, రెడ్డి బాబు, తదితరులు పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం:** ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు ఆందోళన చేపట్టారు. 14 డిమాండ్లపై జర్నలిస్టులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి వినతిపత్రం అందించారు. సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 6న జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తీర్మానాలు చేసి ప్రభుత్వం ఆమోదించాలని కోరారు. ప్రధానంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, నూతన అక్రిడేషన్లు, బీమా సదుపాయం, పింఛన్లు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి.గిరీష్ కుమార్, వి.రవికుమార్, పి.వెంకటేశ్వరరావు, వి.నాగేశ్వరరావు, బి.శ్రీనివాస్ జె.సురేష్, డి.శ్రీనివాస్, జి.సోమశేఖర్, ఎన్.సాయిరాం, సిహెచ్.త్రినాథ్, సిహెచ్.శివనారాయణ, పి.వీరబాబు, వై.ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రోటోకాల్ ఉల్లంఘన పై కలెక్టరేట్‌లో ఫిర్యాదు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ప్రోటోకాల్ ఉల్లంఘనపై పేరూరు గ్రామ సర్పంచ్ దాసరి అరుణ సోమవారం కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు. తాను పంచాయతీ ఎన్నికల్లో ఎస్‌సి రిజర్వేషన్ నుంచి సర్పంచి అభ్యర్థిగా పోటీ చేసి 500 ఓట్ల మెజార్టీతో గెలుపొందానని అన్నారు. ఒక టిడిపి నాయకుడు ఇంటి వద్ద ఈ నెల 1న పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి పిలవలేదని, రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయాల వద్ద జరిగితే పేరూరు గ్రామంలో మాత్రం ఒక టిడిపి నాయకుడు ఇంటి వద్ద జరపటం ఏమిటని ప్రశ్నించారు. ప్రోటోకాల్ ఉల్లంఘన పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆమె ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఆమె వెంట వైసిపి ఎంపిటిసి సభ్యులు చొల్లంగి సుబ్బిరామ్, వాసంశెట్టి శ్రీనివాసరావు, ఆంజనేయులు, ఉపసర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఉన్నారు.

హైస్కూల్‌కు ఆర్‌ఒ ప్లాంట్ అందజేత

ప్రజాశక్తి- అంబాజీపేట

ఇసుకపూడి హైస్కూల్‌కు ఆకెళ్ళ మంగళగిరి శాస్త్రి రిటైర్డ్ డ్రాయింగ్ టీచర్ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆకెళ్ల సుబ్బారావు, మరియు కుటుంబ సభ్యులు రూ.50 వేలు వ్యయంతో మినీ ఆర్‌ఒ ప్లాంటు ను సోమవారం పాఠశాలకు అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు హెచ్‌ఎం ఎఎల్‌వి.ప్రసాద్, విద్యా కమిటీ ఛైర్‌పర్సన్ పళ్ళ స్వామినాయుడు, గ్రామస్తులు, అభినందనలు తెలిపారు.

ఘనంగా వాడపల్లిలో పవిత్రోత్సవాలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం పవిత్ర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి స్వామివారికి అర్చకులు విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, దీక్షాధారణ, రుత్విక్ వరుణ, ఆకల్మష హో మము నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు పాల్గొన్నారు. సాయంత్రం స్వామి వారికి మృతసంగ్రహణ, అంకురార్పణ, నవమూర్తి ఆవాహన, పంచగవ్యప్రోక్షణ, పంచ శయ్యాధివాసం, నీరాజన మంత్రపుష్పం పండితులు నిర్వహించారు. కార్యక్రమాల్లో యాత్రికులు పాల్గొన్నారు.

ముంపు నీరు ముందుకు వెళ్లేలా చర్యలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

రైతుల పంట పొలాలలో ముంపు నీటి సమస్య తలెత్తకుండా పంట పొలాల్లో నీరు ఎప్పటికప్పుడు ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ప్రాజెక్ట్ కమిటీ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహారన్నారు. పలివెలలో డ్రెయినేజీ పూడికతీత పనులను ఆయన సోమవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల ముంపునీటి సమస్య తీర్చేందుకు సంవత్సరంలోపే సైఫన్ నిర్మాణం పూర్తి చేసినప్పటికీ అఅధికారుల ముందు చూపు లేకపోవడంతో గత ఐదు సంవత్సరాల నుండి మురికి నీరు ముందుకు పారే డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోవడంతో వర్షానికి పంట పొలాలు ముంపు గురవుతున్నాయన్నారు. ఈ విషయాన్ని ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ కొత్తపేట ఎంఎల్‌ఎ దష్టికి తీసుకెళ్లగా ఆయన రూ.14 లక్ష లు మంజూరు చేయించారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన యువకులకు సన్మానం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులలో ఇద్దరు యువకులు ఉద్యోగాలు సాధించారని అమలాపురం ప్రథమ శ్రేణి గ్రంథాలయ అధికారి శ్రీకృష్ణ వర్మ తెలిపారు. నిరుద్యోగులైన ఆకుమర్తి మధుబాబు, పెన్నాడ ప్రవీణ్ లు ఇరువురు కానిస్టేబుల్ పరీక్షల్లో విజయం సాధించిఉద్యోగాలు సాధించారని తెలిపారు. వీరిని సోమవారం గ్రంథాలయ సిబ్బంది పాఠకులు ఘనంగా సత్కరించి అభినందించారు. నిరుద్యోగ యువత వీరిద్దరిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా వర్మ నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు.

ఆలమూరు ఎంఎస్‌ఒగా డిటి సుబ్బరాజు

ప్రజాశక్తి - ఆలమూరు

స్థానిక మండలానికి ఫుల్ అడిషనల్‌ఛార్జ్(ఎఫ్‌ఎసి)తో ఎంఎస్‌ఒగా స్థానిక డిటి టి.సుబ్బరాజు నియమితుల య్యారు. సోమవారం డిస్ట్రిక్ట్ సివిల్ సప్లైస్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇంతవరకు ఎంఎస్‌ఒగా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.గాయత్రి పద్మను రాయవరం, కపిలేశ్వరపురం, మండ పేట మండలాలకు ఎంఎస్‌ఒగా నియమిం చారు.

ఫిర్యాదుపై పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల గ్రామ రెవెన్యూ పరిధిలో నంది గుంట వద్ద ఉన్న సాగు భూమిపై పిజిఆర్ఎస్ లో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుపై డిటీ టి.సుబ్బరాజు ఆధ్వర్యంలో అధికార బందం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామాయమ్మ, విఆర్ఒ సూర్యప్రకాష్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

11న చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - ఆలమూరు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ వారి బాల మందిరం ఆధ్వర్యంలో ఈనెల 11న సంధిపూడి జడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు కృష్ణ శ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో 6,7,8,9 తరగతుల విద్యార్థులకు ఈ పోటీలు జరుగుతాయ న్నారు. విద్యార్థు లు ఈనెల 7 లోగా పాఠశాల హెచ్‌ఎం ఎంవివిఎస్‌ఎన్.మూర్తికి పేర్లను ఇచ్చి నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు ఆగస్టు 15న జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No.321/2009

Pulapa Sunitha D/o.Sriniva, R/o.Pochavaram, Tallapudi Mandal, E.G.Dt. ...వాది
Pulapa Sreenivas and Others ...ప్రతివాదులు
D7. Vakkantula Suranna Ratnam, D/o.Narendra, H/o.Rulla Subba Rao, Kumaradevam, Vovvuru Mandal.
D8. Vakkantula Mery Ratnam, D/o. Narendra, H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.
D9. Vakkantula Sharoon Ratnam, D/o.Narendra, H/o. Rulla Subba Rao, Kumaradevam, Kovvuru Mandal.

వాయిదా తేది.13-08-2025

పై నెంబరు దావాలోని 7 టు 9 ప్రతివాద్లు అయిన మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారాన దావా సమనులు పంపినాము. వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదిన ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు ఆక్షేపణలు ఏమైన ఉన్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

K.S.RAGHAVULU
Advocae
13-11-14/6,Kovvur,W.G.Dt.
Cell.9441116118

మహారాజశ్రీ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో

IP.No. 19/2024

Between:-
తిక్కిరెడ్డి వెంకటేష్ S/o. రాజమకృష్ణ, మహిపాలవీధి, అమలాపురం. ...పిటిషనర్
మరియు
బెండా సతీష్ S/o. చినబాబు,గోపవరం, ఉప్పలగుప్తం మండలం,Dr.B.R.A కోనసీమ జిల్లా.(R-15) ...రెస్పాండెంట్

పై నెంబరు కేసులో R-15 అయిన మీకు అమలాపురం సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి ఉత్తర్వులు ప్రకారం మీ హాజరు నిమిత్తం ఎన్ని పర్యాయములు నీటీసులు పంపిననూ మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు కొరకు సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) అమలాపురం వారి ఉత్తర్వులు ప్రకారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. వాయిదా **ది.12-08-2025** అయివున్నది. ఆ తేదిన ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో మీరు కాని మీ ప్లీడరుగారి ద్వారా గాని హాజరు కానిచో మీకు పరోక్షముగా తీర్పుయివ్వడం జరుగునని ఈ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

వాయిదా.12-08-2025

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)
పి.తమ్మేశ్వరరావు
అడ్వకేట్, అమలాపురం

మందేశ్వర స్వామిని దర్శించుకున్న గాయకుడు నాగూర్‌బాబు

ప్రజాశక్తి - కొత్తపేట

మందపల్లిలో మందేశ్వర స్వామిని ప్రముఖ గాయకుడు నాగూర్ బాబు (మనో) సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు అనంతరం మాజీ సర్పంచ్, దేవస్థానం మాజీ చైర్మన్ చింతం విజయకృష్ణ ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా కోనసీమలో గోదావరి జిల్లాల మర్యాదలను చాటుకున్నారని మనో ఆనందాన్ని వ్యక్తం చేశారు. తొలుత సహాయక కమిషనర్, కార్య నిర్వహణ అధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో మనో దంపతుల చేత ప్రత్యేక పూజలు, తైలాభిషేకములను చేయించారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి - సామర్లకోట

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ అన్నారు. సోమ వారం స్థానిక రైల్వేస్టేషన్లో స్వచ్ఛ అభి యాన్‌పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన ఆగస్టు 15 నుంచి నిర్వహించే స్వచ్ఛ అభియాన్ కార్యక్రమా లను వివరించారు. రైల్వే స్టేషన్, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతన్నారు. స్టేషన్‌లో స్వచ్ఛ అభియాన్‌పై అవగాహన కల్పిస్తూ బోర్డులను ఏర్పాటు చేశారు.

ఉప్పలగుప్తం ఎంఇఒ-1గా శంకరరావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం ఎంఇఒ-1గా నూకల వీర శంకరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంఇఒ-1గా అదనపు బాధ్యతలు చేపట్టిన కె.కిరణ్ బాబు అల్లవరం ఎంఇఒగా కొనసాగుతున్నారు. బాధ్యతలు చేపట్టిన శంకరరావు ను పలువురు ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన శంకరరావు మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఇంటర్ విద్యార్థినులకు యూనిఫామ్ పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మాచర ప్లస్ టూ ఉన్నత పాఠశాలలోని సోమవారం ఇంటర్మీడియట్ విద్యార్థినులకు దాతలు సహకారంతో ఉచిత యూనిఫామ్ పంపిణీ చేశారు .పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.విజయకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాచర గ్రామానికి చెందిన దాతలు అలూమిని సభ్యులు మట్టపర్తి సత్యనారాయణ, గొడవర్తి భగవన్నారాయణ, వీధి కామరాజు, దిగుబడి శ్రీరాములు ల సౌజన్యంతో 22 మంది ఇంటర్ విద్యార్థిను లకు రెండేసి జతల చొప్పున రూ.16 వేలు విలువజేసే యూనిఫామ్‌ను అందజేశారు. దాతలను హెచ్‌ఎం విజయకుమార్ అభినందించారు. పలువురు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాల న్నారు. కార్యక్రమంలో అలూమిని సభ్యులు గుడాల వెంకటరమణ, ప్లస్ టూ ఉపాధ్యాయులు నూకపెయ్యి వెంకట రావు, షిరిడి సాయి, రాయుడు ఉదయ్ కృష్ణ, ఉపాధ్యాయులు జి.వి.వి.సత్యనారాయణ పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సఖినేటిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగాోదావరి సెంట్రల్ డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. నియోజకవర్గంలో ఇప్పటికే గ్రామాలు కలుపుతూ వెళ్లే బిటి రోడ్ల నిర్మాణం దాదాపు గా పూర్తి అయిందన్నారు. మిగిలిన 30 శాతం కూడా నిర్మిస్తారని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో ఇప్పటికే పెన్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్ లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తాడి సత్యనారాయణ, చాగంటి స్వామి, పులగం రమేష్, రావి ధర్మరాజు, కడలి మోహన్, పడాల హనుమంతు, పంగం సుధాకర్, కాంద్రేగుల చందు, చెల్లుబోయిన నాగబాబు, ఏడిద రంగా, తాడి వేణు తదితరులు పాల్గొన్నారు.

2392 బంగారు కుటుంబాల దత్తత

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో పి-4 పథకంలో ఇప్పటివరకు 2392 బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు ముందుకొచ్చారని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. సోమవారం స్థానికఆర్యవైశ్య సేవా సంఘ భవనంలో ఆర్‌డిఒ శ్రీరమణి అధ్యక్షతన విజన్ - 2047, పి-4 మార్గదర్శి బంగారు కుటుంబాలకు సంబంధించి నియోజకవర్గ స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు 2047 నాటికి పేదరికం లేని ఆదర్శ రాష్ట్రాన్ని నిర్మించేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.

శ్రీనివాస్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి

శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు

ప్రజాశక్తి - పి.గన్నవరం

మండల జనసేన ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్ రోడ్డు ప్రమాదంలో గాయపడి కాకినాడలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. వై.కొత్తపల్లిలో శ్రీనివాస్ మృత దేహంపై పూలమాలవేసి పార్టీ జెండా కప్పివారి నివాళులర్పించారు. శ్రీనివాస్ కుటుం బానికి జనసేన పార్టీ, ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తుందన్నారు. ఆ కుటుంబానికి ఎంఎల్ఎ భరోసా ఇచ్చారు. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో శ్రీనివాస్ చిత్రపటానికి ఎంఎల్ఎతో పాటు కూటమి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిఐ బీమరాజు, ఎస్ఐ శివకృష్ణ, నియోజకవర్గం, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యావసరాలు, నగదు అందజేత

ప్రజాశక్తి - అయినవిల్లి

చింతనాలంక గ్రామంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదంలో రెండు ఇళ్లు పూర్తిగా అగ్నికి అహుతయ్యాయి. బాధిత కుటుంబాలను పి.గన్న వరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ పరామ ర్శించారు. బాధితులకు నిత్యావసరాలు అందజే శారు. వారికి రూ.22 వేల నగదు అందించారు. ప్రభుత్వం పరంగా బాధితులను ఆదుకుంటామ న్నారు కార్యక్రమం లో ఎంపి డిఒ సరోవరరావు, తహశీల్దార్ విద్యాపతి, పోలి శెట్టి రాజేష్, మద్దాల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ సేవలపై అవగాహన

ప్రజాశక్తి - మామిడికుదురు

' మన మిత్ర క్యాంపెయిన్' ద్వారా మంగళవారం అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో క్షేత్రస్థాయిలో వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపిడిఒ భవాని అధికారులకు సూచించారు. ఆమె సోమవారం మాట్లాడుతూ ప్రతి పని కోసం ప్రజలు పంచాయితీ కార్యాలయానికి వెళ్లకుండా ఇంటి వద్ద నుంచే డిజిటల్ సేవలు పొందేలా చూడాలన్నారు

ప్రకటన

IN THE COURT OF THE VII ADDL. DISTRICT AND SESSIONS JUDGE : PEDDAPURAM

G.O.P. 66/2025

Between:
Smt. Nethula Bindu Priya, W/o. (Late) Lindon Johnson Daniel Sahayam, 38 years, House Wife, D.No.3-11-48/A, Christianpeta, Opp Police Station, Peddapuram, Kakinada Dist. ...Petitioner
and
NIL ...Respondent

ఇందు మూలముగా పై నంబరు లో శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం తెలియజేయునది ఏమనగా, ఈ నెంబరు పిటీషన్ లోని మైనర్ అయిన Nethula Lenin Eric గురించి దాఖలుచేసిన పిటీషన్‌లో ఎవరికైన ఎట్టి అభ్యంతారాలు మరియు ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీ కోర్టు వారి ముందు **ది.18-08-2025 సంవత్సరం తేదీన ఉదయం 10.30** గంటలకు వాయిదా అయి ఉన్నది. కావున ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తూ పిటీషనర్ గార్డియన్‌గా ఉండకూడదని ఎవరికైన అక్షేపణలు ఉన్న యెడల **ది.18-08-2025 తేది ఉదయం 10.30 గంటలకు** మీరు గాని, మీ ప్లీడరు ద్వారా గాని తెలియపరచుకొనవలెను, లేని యెడల మీ పరోక్షముందు తీర్మానించబడును.

నూతలపాటి రాజశేఖర్, బడుగు బాబూ రాజేంద్రప్రసాద్,
పెద్దాపురం అడ్వకేట్స్, కాకినాడ.
ది.04-08-2025 సెల్: 93902 15389

వేలం ప్రకటన

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

E.P.No.116/2023 in O.S.No.97/2020

Between:
గుబ్బల సత్యనారాయణ ...DHr
మరియు
టేకుమూడి సూర్య భాస్కరరావు ..JDr

పై నెంబరు అమలు గ్రంథములో JDr వద్ద నుండి DHrకు రావలసిన డిక్రి బాకీ వసూలు నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలపు యిస్తీహార్లు షరతులకు లోబడి ది.**18-08-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, at present Kakinada District, Kakinada Rural Mandal, Sarpavaram Sub-Registry, Ramanayyapeta Panchayat area, Gaigolupadu Village, old S.No.224/1, R.S. No.226/3, site to an extent of 149.47 sq.yds. situated within the following boundaries:
East: 24.6 feet - Property of Chandagiri Rammohan Rao, **West:** 28 feet - Road, **North:** 52 feet - Property of Anusuri Bhushanam, **South:** 50.6 feet - Property of Reddy Nagamani.
The above property with all easementary rights.
DHr Value: Rs.25,00,000/-
Amin Value: Rs.25,00,000/-, JDr Value: Not given

SK.అమీర్ జాని
అడ్వకేట్, డో.నెం.46-8-15/14, జగన్నాధపురం, కాకినాడ, సెల్: 8688789014

CHANGE OF NAME

My Old Name is MUHAMMAD ABDUS SAMI, S/o. Puvvada Veerabhadra Rao. My changed name is **PUVVADA KESAVA SATEESH,** S/o. Puvvada Veerabhadra Rao. Since today onwards. Iam calling as **PUVVADA KESAVA SATEESH,** S/o. Puvvada Veerabhadra Rao.

MUHAMMAD ABDUS SAMI
D.No. 2-14, Peda Bhimpalli Village
Indukuru Gram Panchayathi
Devipatnam Mandal, A.S.R.District
Cell: 94941 55313

CHANGE OF SURNAME

I, **PATTA SATISH,** S/o. Patta Musalayya, R/o. D.No.47-1-22, Kondababu Colony, Jagannadhapuram, Kakinada (Urabn) - 533 002, Kakinada District, Andhra Pradesh, is the biological father of **PANTHADI SATWIK** (Old name). I wish to change the Surname of my son as he is minor, from **PANTHADI SATWIK** (old name) to **PATTA SATWIK** (new Name). This is for all future purposes.

ప్రకటన

పి.రాయవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి.నెం.ER-169 తరపున సంఘ CEO వ్రాసుకున్న విన్నపములు. పిఠాపురం మండలం, రాపర్తి గ్రామానికి చెందిన వీరంరెడ్డి పవన్, s/o. వీర వెంకటరమణ అను వారికి పి.రాయవరంPACS నందు రైతు నేస్తం నిమిత్తం అప్పు దరకాస్తు పెట్టి ఉన్నారు. వారికి పిఠాపురం సబ్ రిజిస్టరీ ఆఫీసులో **తేదీ 18-06-2009** రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ **నెం.1975/2009** ఒరిజినల్ డాక్యుమెంట్‌ను రాపర్తి అతని ఇంటి వద్దనుండి **22-05-2025న** జిరాక్స్ నిమిత్తం పిఠాపురం బయలుదేరి వెళ్ళగా మార్గం మధ్యలో ఎక్కడో పడిపోయినవి. చుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. పిఠాపురం పోలీస్ వారికి రిపోర్ట్ ఇచ్చియున్నారు. ఇతనికి PACS పి.రాయవరం నందు లోను ఇచ్చుటకు ఎవరికైన అభ్యంతరములు ఉన్న యడల 7 రోజులలోఈ క్రింది అడ్రసుకు పి.రాయవరం PACS వారికి తెలియజేయగలరు.

కురాకుల వీర్రాఘవ
ముఖ్య కార్యనిర్వాహణాధికారి, పి.రాయవరం PACS

మహారాజశ్రీ రామచంద్రపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

EP.5/2022 OS.259/2003

గండి సత్యవతి ...DHR
మరియు
గుబ్బల లక్ష్మీ సుహాసిని కుమారి ...JDR
To
గుబ్బల లక్ష్మీ సుహాసిని కుమారిW/o సత్యన్నారాయణ, 1-350/8, మునసుబుగారి వీధి, చీడిగ

పై నెంబరు EP గ్రంథములో డిక్రి హోల్డరు తనకు రావలసిన బాకీ వసూలు నిమిత్తం తాలూకు ఆస్తిని వేలం వేయించమని కోరి నందున సదరు వేలపు షరతులను నిర్ణయించుటకు గాను **ది.14-08-25న ఉదయం10.30ని॥లకు** హాజరయి మీ అభ్యంతరములను తెలియ చేయవలెను. లేనియడల పై EP గ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
బి.సూర్యనారాయణ
రామచంద్రపురం DHR అడ్వకేట్
4-8-2025 రామచంద్రపురం

మహారాజశ్రీ 1వ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ వారి కోర్టు పెద్దాపురం

OS.No.119/2023

బిట్వీన్:-
కెనరా బ్యాంక్ దివిలి శాఖ Rep by బ్రాంచ్ మేనేజర్ ...వాది
మరియు
కూరాకుల వీర మణికంఠ & 2 Others ...ప్రతివాదులు
To
కూరాకుల క్రాంతి D/o.(late) రాంబాబు. డోర్‌నెం.9-6/1 మధ్య వీధి రామాలయం, విరవాడ విలేజ్, పిఠాపురం ...3వ ప్రతివాది

పై వాది ధాఖలు చేసిన పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది.21-08-2025** వాయిదా అయి ఉన్నది. కావునా వాయిదా తేదీన పైన తెల్పిన కోర్టు వారి ఎదుట ఉదయం **10.30ని॥లకు** స్వయంగా కాని వకీలు ద్వారా కాని హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను లేని యెడల పై దావా మీ పరోక్షంలో తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పెద్దాడ రవికుమార్
అడ్వకట్,
పెద్దాపురం

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 145/2025

నక్కా పుల్లయ్య ..వాది
వర్సస్
అల్లు రవికుమార్ వగైరాలు ..ప్రతివాదులు
To,
ప్రతివాదుల చిరునామా
D1)అల్లు రవికుమార్ తండ్రి వెంకటేశ్వరరావు, వయస్సు సుమారు 50 సం.లు, హిందూ, వ్యవసాయం,డోర్ నెం 42-8-54, రాజమండ్రి టౌన్, ఈస్ట్ గోదావరి జిల్లా.
D3)సబ్బరపు రామారావు తండ్రి వెంకటేశ్వరరావు, వయస్సు సుమారు 48 సం.లు, హిందూ, వ్యవసాయం,డోర్ నెం 42-8-54, రాజమండ్రి టౌన్, ఈస్ట్ గోదావరి జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ : 22-08-2025న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 04-08-2025 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరుపు న్యాయవాది,
గిద్దలూరు,ప్రకాశం జిల్లా.